**పత్రికాప్రకటన** **కాకినాడ, ఆగస్టు 28, 2019.**

సెప్టెంబర్ 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామ సచివాలయాల నియామకాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద అన్ని పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం కలక్టర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్న స్ట్రాంగ్ రూమ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్నిచర్యలు చేపట్టాలని, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిసి కెమెరాలు, పోలీస్ బందోబస్తు ఉండాలని జడ్.పి. , సిఇఓ యం.జ్యోతికు కలక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి బయటికి వెళ్ళే ప్రతీ కాగితాన్ని పరిశీలించాలని, నిరుపయోగంగా ఉన్న వాటిని ప్రత్యేకంగా భద్రపర్చాలని కలక్టర్ మురళీధర్ రెడ్డి పలు సూచనలు చేశారు.